# E - 13

## DISTRICT COMMON EXAMINATION BOARD - E.G.D. KAKINADA

## REVISION TEST - I - 2018 - 2019

**Second Language - TELUGU**

**Class : X ]** **(Max. Marks : 20)** **[ Time : 1 Hr.**

---

**I. <u>అవగాహన - ప్రతిస్పందన : (5 మార్కులు)</u>**

1. క్రింది పద్యమును చదివి భావం రాయండి. **2½**

   చదువనివాఁడజ్ఞుండగుఁ,
   జదివిన సదసద్వివేక చతురత గలుగున్
   జదువఁగ వలయును జనులకుఁ
   జదివించెద నార్యులొద్దఁ జదువుము తండ్రీ !

2. క్రింది పద్యమును చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి.

   గురువు లేక విద్య గురుతుగా దొరకదు
   నృపతి లేక భూమి నియతి గాదు
   గురువు విద్య లేక గొప్ప పండితుడౌనె
   విశ్వదాభిరామ వినుర వేమ.

   ప్రశ్నలు : **5 x ½ = 2½**

   అ) విద్యక్షుణ్ణంగా రావాలంటే ఎవరు ఉండాలి ?

   ఆ) నృపతి లేని రాజ్యంలో ఏమి ఉండదు ?

   ఇ) 'పండితుడు' పదానికి వ్యతిరేక పదం రాయండి ?

   ఈ) పై పద్యాన్ని రాసిన కవి ఎవరు ?

   ఉ) పై పద్యానికి మకుటం ఏది ?

**II. <u>వ్యక్తీకరణ - సృజనాత్మకత :-</u> (10 మార్కులు)**

**అ)** క్రింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాలలో సమాధానం రాయండి. **2 x 2 = 4**

3. "అవసరమైనప్పుడు చెప్పే మంచిమాట ఎంతో మంచి చేస్తుంది" దీన్ని మీరు ఎలా సమర్థిస్తారు ?

4. ఎం.ఎస్. సుబ్బలక్ష్మి సంగీత సాధన గురించి తెలపండి.

**ఆ)** క్రింది ప్రశ్నలకు పదేసి వాక్యాలలో సమాధానం రాయండి. **2 x 3 = 6**

5. అ) నవోదయం అనే శీర్షిక పాఠానికి తగిన విధంగా ఉందా? కారణాలతో వివరించండి.

**(లేదా)**

**[ Turn Over**

ఆ) "అతిథి దేవోభవ" - దీన్ని సమర్థిస్తూ రాయండి.

6. అ) ఇతరుల మేలు కోరడం ఆవశ్యకతను వివరిస్తూ మిత్రునికి లేఖ రాయండి.

**(లేదా)**

ఆ) "ఒక రంగంలో రాణించలేని వాళ్ళు వేరే రంగంలో రాణించవచ్చు" దీనిపై మీ అభిప్రాయాలతో ఒక వ్యాసం రాయండి.

## III. భాషాంశాలు :

**క్రింది వాటికి అడిగిన విధంగా సమాధానాలు బ్రాకెట్లలో గుర్తించండి.** **10 x ½ = 5**

7. ఈ రోజు రాత్రికి నేను ఊరికి వెళ్తున్నాను. [ ]
(గీతగీసిన పదానికి వికృతిని గుర్తించండి.)
ఎ) రేతిరి బి) అంధకారం సి) తమస్సు డి) చీకటి

8. ప్రతి దినం కనీసం ఒక కొత్త విషయాన్ని నేర్చుకోవాలి.
(గీతగీసిన పదానికి పర్యాయపదాలు గుర్తించండి.) [ ]
ఎ) వారం, పక్షం బి) రాత్రి, పగలు సి) రోజు, వాసరం డి) నెల, సంవత్సరం

9. కలిగినప్పుడు (పదాన్ని విడదీయండి) [ ]
ఎ) కలిగిన + ఎప్పుడు బి) కలిగిన + అప్పుడు
సి) కలిగి + అన్నప్పుడు డి) కలి + గినప్పుడు

10. ద్వంద్వ సమాసానికి ఉదాహరణను గుర్తించండి. [ ]
ఎ) యోగక్షేమాలు బి) ఆకలిదప్పులు
సి) రాగద్వేషాలు డి) పైవన్నీ

11. పరహితాన్ని గురించి ఆలోచించు (భాషాభాగాన్ని గుర్తించండి) [ ]
ఎ) నామవాచకం బి) సర్వనామం
సి) క్రియ డి) విశేషణం

12. సమయాన్ని మంచి పనుల కొరకు వినియోగించాలి.(ఏ విభక్తి) [ ]
ఎ) ప్రథమా విభక్తిబి) చతుర్థీ విభక్తి సి) పంచమి విభక్తి డి) షష్ఠి విభక్తి

13. వంట నలుని చేత చేయబడింది.(ఏ వాక్యమో గుర్తించండి) [ ]
ఎ) కర్తరీ వాక్యం బి) సంశ్లిష్ట వాక్యం
సి) సంయుక్త వాక్యం డి) కర్మణీ వాక్యం

14. నేను పాట పాడగలను ( ఏ వాక్యమో గుర్తించండి) [ ]
ఎ) విధ్యర్థక వాక్యం బి) సందేహార్థక వాక్యం
సి) సామర్థ్యార్థక వాక్యం డి) హేత్వర్థక వాక్యం

15. అర్థం చేసుకొని అవగాహనతో చదువుకో(పురుషను గుర్తించండి.) [ ]
ఎ) ప్రథమ బి) మధ్యమ సి) ఉత్తమ డి) చతుర్థీ

16. కింది పదాన్ని ఉపయోగించి సొంత వాక్యం రాయండి.
ఇంటిల్లిపాదీ :...................................................